శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఏసీబీ దాడుల్లో స్టేజ్-2 కాంట్రాక్టర్ ఇల్లు సీజ్



**కోవూరు, నవంబరు9ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లయిస్ శాఖలో జరిగిన 41 కోట్ల మేర కుంభకోణాన్ని పూర్తిస్థాయిలో వెలికి తీసేందుకు ప్రభుత్వం ఏసీబీకి అప్పగించింది విధితమే. ఈ మేరకు బుధవారం స్టేజ్-2 కాంట్రాక్టర్ దయాకర్ ఇల్లు కోవూరు మండలం ఇనమడుగు ప్రాంతంలో ఉంది. ఈ మేరకు ఏసీబీ ఇన్‌స్పెక్టర్ మన్మధరావు ఆధ్వర్యంలో ఆ ఇంటిని సీజ్ చేశారు. 10 రోజుల క్రితమే దయాకర్ కుటుంబ సభ్యులంతా ఇంటికి తాళం వేసి ఎటో వెళ్లిపోయారని చుట్టుపక్కల వారు తెలిపారు. ఈ మేరకు పెద్ద మనుషుల సమక్షంలో ఆ ఇంటిని సీజ్ చేయడం జరిగిందని ఏసీబీ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ దాడుల్లో ఇరిగేషన్ డీఈ రమేష్, తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి అనిల్ చొరవతో 67.72 కోట్లతో 8 లైన్ రోడ్ల విస్తరణ



**కోవూరు, నవంబరు9ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు ప్రధాన రహదారి పూర్తిగా ఇరుకుగా మారి ఇబ్బంది కరంగా ఉండడంతో గతంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసిన అనిల్‌కుమార్ యాదవ్ స్థానిక పెన్నానది నుంచి పడుగుపాడు మీదుగా జాతీయ రహదారి రోడ్డు వరకు నూతన 8 లైన్ల రహదారికి గానూ కేంద్ర ప్రభుత్వం ద్వారా 67.72 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇందుకు అనిల్‌కుమార్‌కు కోవూరు నియోజకవర్గ ప్రజల ,నాయకులు , కార్యకర్తల తరపున శిరస్సు వంచి అభివాదం చేస్తున్నానని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన వేగూరు రామాపురం గ్రామంలో మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన అనిల్‌కుమార్‌ను జీవితంలో మర్చిపోలేనన్నారు. స్థానిక చింతాలమ్మ గుడి నుంచి ఇనమడుగు సెంటర్ ఎన్‌హెచ్-16 వరకు 2.42 కిలో మీటర్ల పొడవు ఉన్న డబల్ లైన్ రోడ్లను ఫోర్ లైన్ రోడ్లుగా వెడల్పు చేయడమే కాకుండా మధ్యలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి దీంతో పాటు రోడ్డుకిరువైపులా సర్వీస్ రోడ్డు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనికి బుధవారమే టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. 9 నెలల్లోనే ఈ నిర్మాణ పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ ప్రాజెక్టు కోవూరుకు ఒక వరం లాంటిదన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే కోవూరు, నెల్లూరు సికింద్రాబాద్, హైదరాబాద్ లాగా జంట నగరాలుగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఇందుకు పూర్తిస్థాయిలో సహకరించిన మాజీ మంత్రి అనిల్‌ను కోవూరు ప్రజానీకం మర్చిపోరన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నూతనంగా ప్రారంభించిన నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి బ్యారేజీతో నెల్లూరు కోవూరు మధ్య వచ్చి పోయే వాహనాలకు కొంత సౌకర్యం పెరిగిందన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టును మంజూరు చేసేందుకు తమవంతుగా సహకరించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తాము ఎన్నో విషయాలను పూర్తిగా తెలుసుకునేందుకు వీలు పడిందన్నారు. అర్హత కలిగి ఉండి ఎవరికైనా పథకాలు రాకపోతే వారందరికీ అందించేందుకు ఇది ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఆత్మ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, వైసీపీ నేతలు మహేష్ యాదవ్, సుధీర్, విజయసేనారెడ్డి, అమర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు శివకుమార్‌రెడ్డి, చిరంజీవి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఇరిగేషన్ డీఈ కృష్ణమోహన్, వివిధ శాఖల ఏఈలు వెంకటేశ్వర్లు, పరమేశ్వరలింగం జగదీష్, భాస్కర్‌రెడ్డి, నల్లపరెడ్డి రాజేంద్రరెడ్డి, నల్లపరెడ్డి రాహీన్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీహరి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వలంటీర్లుతదితరులు ఉన్నారు.

## ప్రతి పంచాయితీ మోడల్ పంచాయితీగా చేస్తా



**సంగం నవంబర్ 9 ప్రభాతవార్త** సంగం మండలం కొరిమెర్ల గ్రామంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌కుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కొరిమెర్ల గ్రామంలో నూతనంగా నేర్మిస్తున్న రామాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆత్మకూరు నియోజకవర్గంలో మర్రిపాడు మండలం చిలకపాడు పంచాయితీలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలు అన్ని ఒకే చోట ఉండి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి చిరునామాలా కనిపిస్తున్నాయని అన్నారు. నియోజకవర్గంలో అలాంటి మోడల్ పంచాయితీల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో నిర్వహించిన సర్వేలో అధికంగా గృహనిర్మాణాలు నిరుద్యోగం, రెవిన్యూ సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. నియోజకవర్గం నుడా పరిధిలో విలీనం కావడంతో డిసెంబర్‌లో 10 లే పక్కాగృహాలు నిర్మించేందుకు అనుమతులు లభిస్తాయని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రిని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించామని త్వరలో నిధులు మంజూరు చేస్తారని అన్నారు. వచ్చే ఏడాదిలో అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి రావుల లక్ష్మీ, తహసిల్దారు జయవర్ధన్, ఎంపిడిఒ గోపి, వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాద్‌రెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మన్ పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, కాకుమధుసూదన్‌యాదవ్, పగడాల రఘురామయ్య, కొరిమెర్ల సర్పంచ్ వడ్లపూడి మీరమ్మ, ఎంపిటిసి సభ్యురాలు షేక్ నూర్జహాన్, కూరపాటి ప్రసాద్‌రెడ్డి, ఖరిముల్లా, దేవరపల్లి జనార్ధన్‌రెడ్డి, గుండాల బాలచంద్రారెడ్డి, వంగల్లు సర్పంచ్ రామయ్య, కోలగట్ల శ్రీనివాసులురెడ్డి, మానికగల చందు, కొల్లి పెంచలరెడ్డి, అధికారాలు వ్యవసాయాధికారి శ్రీహరి, హౌసింగ్ ఏఇ ఖరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నం సిద్దేశ్వరస్వామి ఆలయంలో మంత్రి కాకాణి ప్రత్యేకపూజలు

**ముత్తుకూరు, నవంబర్9, ప్రభాతవార్త:** ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నం సిద్దేశ్వరస్వామి ఆలయంలో వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి బధవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా మండలకేంద్రంలోని ఫిషరీష్ కాలేజీలో 217 మంది పేదకుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు పంపిణీచేశారు. అనంతరం వాలీబాల్ స్టేడియాన్ని ప్రారంభించారు. ఆయన వెంట మండల కన్వీనర్ మెట్టా. విష్ణువర్ధనరెడ్డితో పాటు జిల్లా ఉన్నతస్తాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యం



**నెల్లూరు టౌన్, నవంబరు 9, ప్రభాతవార్త:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు న్యాయ సహాయం అందిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి సి.యామిని తెలిపారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా తరచూ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం జిల్లా మహిళా ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి సి.యామిని మాట్లాడుతూ చట్టాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన బాధిత కుటుంబాలకు న్యాయం అందేలా 1995లో న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, దేశంలో ఉచిత న్యాయ సేవలకు అర్హులైన ప్రతి మహిళకు ఎస్సీ ఎస్టీలకు, కార్మికులకు, దివ్యాంగులకు, వృద్ధులకు, పిల్లలకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందే హక్కు ఉందన్నారు. సేవలకు అర్హులైన వారు, కక్షిదారులు పైసా ఖరఉ్చ చేసుకోకుండా ఉచిత సేవలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పొందవచ్చునని జిల్లా జడ్జి తెలిపారు. జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయడానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎంతో తోడ్పడుతుందన్నారు. ప్రజలకు న్యాయ సేవలను మరింతగా చేరువ చేయడానికి 1995లో ఈ చట్టం అమలులోకి రావడం జరిగిందన్నారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా గ్రామ స్థాయిలోని బాధిత కుటుంబాలకు న్యాయపరమైన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఇంకా న్యాయ సేవల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి సచివాలయ పరిధిలో మహిళా పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ స్థాయిలో ఉంటున్న మహిళా పోలీసు, అంగన్‌వాడీ టీచర్, ఏఎన్‌ఎంలకు చట్టాలపై, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందుతున్న సేవలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించినట్లయితే గ్రామీణ ప్రజలకు న్యాయపరమైన సలహాలు, సేవలు మరింతగా అందే అవకాశముందున్నారు. నేడు మహిళల్లో, పిల్లల్లో రక్తహీనత పెద్ద సమస్యగా ఉందని, అలాగే సమాజంలో బాల్యవివాహాలను అరికట్టడం, మహిళా విద్యను ప్రోత్సహించడం, మాతృమరణాలు తగ్గించడంలో ఐసీడీఎస్ అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఇప్పటికీ సమాజంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో మూఢ విశ్వాసాలు, నమ్మకాలు ఉన్నాయని, వాటిని రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ విజయరావు మాట్లాడుతూ నేడు సమాజంలో వివిధ సమస్యలపై అనేక కేసులు నమోదు కావడం జరుగుతున్నదని, ఆ పరిస్థితుల్లో అర్హులైన బాధిత కుటుంబాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయపరమైన సేవలందించడం జరుగుతుందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న న్యాయ సేవలపై ఐసీడీయస్ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కల్పించాలన్సిన అవసరం ఉందన్నారు. తొలుత జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు నాయక్, న్యాయ సేవాధికార సేవా సంస్థ సేవల గురించి, చేపడుతున్న అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం దివ్యాంగురాలైన విద్యార్థినీ సుచరితకు ల్యాప్‌టాప్, పలువురు వృద్ధులకు వినికిడి సాధనాలు, అలాగే ఉపాధి హామీ పథకం కింద పలువురికి జాబ్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీయస్ పిడి సౌజన్య, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ అనురాధ, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సురేష్, ఐసీడీయస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఓటర్ల అభ్యంతరాల స్వీకరణ



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 9, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఓటర్ల నమోదు, అభ్యంతరాలు, మార్పు చేర్పుల వివరాలను నేటి నుంచి డిసెంబర్ నెల 8వ తేది వరకు చేపట్టనున్నట్లు కమిషనర్ డి.హరిత తెలియజేశారు. స్థానిక ఈఎస్ఆర్ఎం పాఠశాలలో స్పెషల్ సమ్మరీ రివిజన్ -2023 కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి డ్రాఫ్ట్ ఎలెక్టోరల్ రోల్ పబ్లికేషన్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని సూచించారు. నూతన ఓటర్ల నమోదుపై ప్రజలంతా అవగాహన పెంచుకుని ఓటరు నమోదుకు ప్రోత్సహించాలని కమిషనర్ కోరారు. అనంతరం నూతనంగా రూపొందించిన ఓటరు లిస్టును ప్రజలకు చదివి వినిపించారు. నూతన ఓటరు లిస్టును ప్రజలకు చదివి వినిపించారు. నూతన ఓటరు లిస్టును అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో ప్రదర్శిస్తామని, అభ్యంతరాలు ఉంటే తెలపాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నిర్మలానంద బాబా, డిప్యూటీ తహసీల్దారు శైలజా కుమారి, బిఎల్‌వో సూపర్‌వైజర్ కృష్ణ కిషోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్‌లో కేసులు రాజీ చేసుకొని ప్రశాంతంగా ఉండాలి




**కావలి, నవంబరు 9 ప్రభాతవార్త** లోక్‌అదాలత్‌లో పెండింగ్ కేసుల్ని రాజీ చేసుకొని ప్రశాంత వాతావరణంలో పయనించాలని కావలి న్యాయమూర్తులు యం.శోభ, అన్నపూర్ణశ్రీలు పిలుపునిచ్చారు. న్యాయ సేవ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కావలి కోర్టు భవనం నుండి ఓవర్ బ్రిడ్జి సెంటర్ వరకు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కావలి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి యం.శోభ మాట్లాడారు. 2021 నవంబరు 9వ తేది నుంచి కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 73 చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సులలో 3 వేల 584 మంది పాల్గొన్నారన్నారు. అంతేకాకుండా 43 లోక్‌అదాలత్‌లకు గాను 54 సివిల్ కేసులు, 3466 క్రిమినల్ కేసులు, 414 బ్యాంక్, బిఎస్ఎన్ఎల్ కేసులు పరిష్కారానికి నోచుకున్నాయన్నారు. వీటికి సంబంధించి 2 కోట్ల 86 లక్షల 53 వేల 840 రూపాయలు మేరకు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ మేజిస్ట్రేట్ అన్నపూర్ణశ్రీ మాట్లాడుతూ ఈ నెల 12వ తేది నేషనల్ లోక్‌అదాలత్ జరుగుతుందన్నారు. ఈ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీకి ప్రయత్నించాలని పోలీస్, న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ మేజిస్ట్రేట్ పరశురాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాటా సురేంద్రరెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికే విద్యుత్ అదాలత్



**చేజర్ల, నవంబర్9, ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారులు సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకోసం ఎస్‌పిడిసిఎల్ విద్యుత్ అదాలత్‌ను నిర్వహించిందని చైర్‌పర్సన్ కె.రామ్మోహన్‌రావ్ పేర్కొన్నారు. బుధవారం బోడిపాడు సబ్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన విద్యుత్ అదాలత్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు, చిత్తూరు , కడప, కర్నూలు , అనంతపురం జిల్లాలోని విద్యుత్ సేవా లోపాలను సత్వరమే పరిష్కరించి వినియోగదారుల ఇబ్బందులను తొలగించేందుకోసం ఈ ఫోరంను ఏర్పాటు చేశామన్నారు. సమస్యలపై వినియోగదారులు లిఖితపూర్వకంగా తెలియజేస్తే సమస్య త్వరితగతిన పూర్తిచేస్తామన్నారు. ఫేజ్ పోవడం ,విద్యుత్ తీగల మరమ్మత్తులు , కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం , విద్యుత్ సరఫరాను నిలిపివేయడానికి గల కాలపరిమితి , ఓల్టేజ్ హెచ్చుతగ్గులు , మీటర్ల లో లోపాలకు సంబంధించి , కొత్త సర్వీసులు, అదనపు లోడు మంజూరు , యజమాని పేరు , కాటగిరిలాంటి మార్పిడి, వినియోగదారుల బిల్లులు సరిచేయడం , విద్యుత్ చౌర్యానికి సంబంధించి సమస్య లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాలపై వినియోగదారులు ఫిర్యాదు చేస్తే వాటిని తక్షణమే పరిష్కరిస్తామన్నారు . సమస్యలపై ఇచ్చిన వినతిపత్రాలకు రసీదుపొందాలని వారు సూచించారు. ఫోరంలో అధికారులు ఫిర్యాదులను రిజిస్టర్ చేసి సంబంధిత అధికారుల నుంచి వివరణ కోరతారన్నారు. మండలంలోని వినియోగదారులు సమస్యలను తెలియజేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వినియోగదారులు ఇచ్చిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపుతామన్నారు. టెక్నికల్ మెంబర్ ఎస్.ఎల్.అంజనీకుమార్ , కన్స్యూమర్ అఫైర్స్ మెంబర్ గాయం ఈశ్వరమ్మ, పొదలకూరు ఎడిఎ దొరస్వామిరెడ్డి, ఎఇ శ్రీకాంత్, విద్యుత్ శాఖ అధికారులు, వినియోగదారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిసెంబరు 21 లోగా జగనన్న కాలనీలలో నిర్మాణాలు పూర్తి చేయాలి



**బిట్రగుంట, నవంబరు 9 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని అన్ని గ్రామాల్లోని లేఅవుట్లలో గృహ నిర్మాణాలు ఈ ఏడాది డిసెంబరు 21 లోగా పూర్తి చేయాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి డి.వెంకట్రావు ఆదేశించారు. మండలంలోని కొండబిట్రగుంట, బోగోలు, విశ్వనాధరావుపేట తదితర గ్రామాలలో జగనన్న లేఅవుట్లలో నిర్మాణంలో వున్న పక్కా గృహాల్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పక్కా గృహాల నిర్మాణాలలో వివిధ దశలలో వున్న గృహాల లబ్దిదారులతో ఆయన సమావేశమయ్యారు. జాప్యానికి కారణాలేమిటో ఆరా తీశారు. పలుచోట్ల నీటి వసతి సక్రమంగా లేదని, స్వయం సహాయక బృందాల ద్వారా రుణాలు మంజూరు కాక తాము నిర్మాణాలు చేపట్టడం లేదని తదితర సమస్యల్ని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్‌కు కూడా పాల్గొని తక్షణమే లబ్దిదారుల సమస్యలపై మండల అధికారులు దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మించాలనే లక్ష్యంతో లేఅవుట్లను ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల్ని కల్పించడం జరిగిందన్నారు. ఇంకా ఎక్కడైనా లబ్దిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే క్షేత్ర స్థాయిలో వాటిని పరిష్కరించాలని అప్పటికీ పరిష్కారానికి నోచుకోకపోతే తమ దృష్టికి తెస్తే జిల్లా ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డిసెంబరు 21 లోగా పక్కా గృహాలు పూర్తి చేసి లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయించాలన్న లక్ష్యంతో వున్నారన్నారు. అంతకుముందు డ్వామా పిడి వెంకట్రావు కొండబిట్రగుంట, తదితర చోట్ల ఉపాధి హామీ పనులు తనిఖీ చేశారు. అర్హత కల్గిన వారందరికీ జాబ్ కార్డులు అందించి పనులు కల్పించాలని ఆయన ఆదేశించారు. వీరి వెంట తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడివో గోవిందరావు, హౌసింగ్ ఎఇ వెంకటయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ శ్రీనివాసరావు, వెలుగు ఎపియం నాగమణి, పలువురు సచివాలయ ఉద్యోగులు వున్నారు.

## స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 చెస్‌పోటీలు




**నెల్లూరు, నవంబరు9 ప్రభాతవార్త-విద్య** నెల్లూరుజిల్లా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19స్కూల్‌గేమ్స్ కార్యదర్శి పి.వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని స్థానిక కెపిసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలబాలికలకు చెస్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఇంటర్‌బోర్డు ప్రాంతీయపర్యవేక్షణ అధికారి వరప్రసాద్ పాల్గొని పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు చదువుతోపాటూ క్రీడలు కూడా అవసరమన్నారు. అలసిన దేహాలకు క్రీడలు మానశిక, శారీరక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సర్వసాదారణమని ఓడినవారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. అనంతరం పోటీలను నిర్వహించారు. బాలికల విభాగంలో పల్లవి, సురేక, రఖసాన, దీపిక, మంజులు జయకేతరం ఎగువేయగా బాలుర విభాగంలో సూర్యవర్మ, బాలాజీ, సాయి శషాక్, నవీన్ కుమార్, ప్రశాంత్‌లు విజయం సాధించారు. ఈ పోటీల్లో సుమారు 150మంది క్రీడాకారులు పాల్గొన్నారని, ఈ క్రీడల విజయవంతానికి కృషిచేసిన అందరికి ఫెడరేషన్ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గురువయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొహం చాటేస్తున్న వాలంటీర్లు



**వరికుంటపాడు, నవంబర్9, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన అస్త్రంగా ప్రజల చెంతకే పరిపాలన అందించాలన్న ఉద్దేశ్యంతో చేపట్టిన గ్రామ వాలంటీర్ల వ్యవస్థ వరికుంటపాడు మండలంలో అబాసుపాలవుతూ అటు ప్రజలతోపాటు అధికారులను సైతం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తు న్నారు. విరువూరుగ్రామ సచివాలయంలో గత కొంత కాలంగా 9మంది గ్రామ వాలంటీర్లు విధులకు ముఖం చాటేయడంతో కనీసం ఒకటవ తారీకునాడు పించన్లుకూడా పంచకపోవడం 147 పింఛన్లను వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రతినెలలో పంచుతుండడంతో పాటు వివి ధ సంక్షేమ పదకాలను ఆతొమ్మిదిమంది వాలంటీర్ల పరిధిలో వెల్ఫేర్ అసిస్టెంటే గడప గడప తిరిగి వివిద రాకాల ధృవీకరణ పత్రాలను సేకరించి సంక్షేమ పదకాలు అందిస్తున్నారు. ఇటీవల కొంతమంది గ్రామ స్తులు గ్రామ సచివాలయంలో సైతం ఆవాలంటీర్లపై ఫిర్యాదు చేసినా ఆవిషయాన్ని పట్టించుకునే అధికారి కరువయ్యారు. అలాగే వెల్ఫేర్ అసిస్టెంటుకూడా ఆవాలంటీర్ల సమస్యలను పరిష్కరించాలని మండల అధి. కారులకు ఎన్నో సార్లు విన్నవించుకున్నా కనీసం పరిష్కారం కాలేదని వాపోతున్నారు. పనిచేయకున్నా అధి కారులు మాత్రం ఆగ్రామ వాలంటీర్లకు టంచనుగా ఒకటవ తారీకునాడు జీతాలు పడేలా చేయడం వారి మధ్యవున్న అనుబందాన్ని తెలుపుతుంది. వాలంటీర్లపై ఆఅధికారులు ఎందుకంత ప్రేమో లేక వారి జీతాలలో వాటాలు పంచుకుంటున్నారన్న అభియోగాలు సైతం వినిపిస్తున్నాయి. కావున జిల్లా అధికారులు స్పందించి వాలంటీర్లపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని స్తానికులు కోరుచున్నారు.

## సాయిపేట సచివాలయం తనిఖీచేసిన ట్రైని సబ్‌కలెక్టర్



**కొండాపురం, నవంబర్9, ప్రభాతవార్త:** కొండాపురం మండలం సాయిపేట సచివాలయాన్ని ట్రైనీ సబ్‌కలెక్టర్ మహేష్ బుధవారం తనిఖీ చేశారు. తొలుత రికార్డులను క్షుణ్ణంగా పరిశీ లించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డు తూ పల్లెల్లో సచివాలయాలే కీలకమ న్నారు. గతంలో పల్లెల్లో ఏచిన్న పని వచ్చినా మండల కార్యాలయాలచుట్టూ తిరిగే వారన్నారు. ప్రస్తుతం ఆకార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎవరి పంచాయతీ పరిధిలో వారికి అందుబాటులో వుండేవిదంగా సచివాలయ వ్యవస్త తీసుకొచ్చి అందులో వాలంటీర్ల వ్యవస్తను ఏర్పాటుచేసి ప్రజలకు ఎప్పటి కప్పుడు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేవిదంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందాన్నారు. కావున సచివాలయ సిబ్బంది అందుబాటులో వుంటూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేస్తూ సాయిపేట సచివాలయానికి జిల్లాలో మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు తదితరులు వున్నారు.

## వంటేరు చొరవతో రోడ్డు బాగు



**జలదంకి, నవంబర్9, ప్రభాతవార్త:** కావలి మాజీ శాసనసభ్యుడు వంటేరు. వేణుగోపాలరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తన స్వంత పంచాయతీ జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అభివృద్దిపై దృష్టి మంల్చారు. గ్రామంలో ఇప్పటికే డ్రైనేజి వ్యవస్త, వీధిలైట్లు పారిశుద్యం, అంతర్గత రోడ్లు బాగుకు తన స్వీయ నిధులు వెచ్చించి అందరి ప్రశంశలు అందుకుంటున్నారు. ఈక్రమంలోనే బ్రాహ్మణక్రాక నుంచి గైరవరం, బిట్రగుంట వెళ్ళే రోడ్ కంపచెట్లతో కుచించుకొని పోవడమే కాకుండా ఆమార్గం గుంతలు పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి వాహనచోదకులు ఇబ్బందులు పడడంపై ఆయన చర్యలకు దిగారు. ఇటీవల జంగిల్ క్లియరన్స్ చేసి తాజాగా రోడ్ మరమ్మత్తులు చేసి గ్రావెల్‌తో చదు ను చేయించారు. దీంతో రోడ్ రాకపోకలకు ఇబ్బందులు తొలగా యి. దీంతో పంచాయతీ ప్రజలు ఆయన చొరవను కొనియాడుతున్నారు. మామంచి నాయకుడని చెప్పిన మాటకు కట్టుబడిన ఊరిబిడ్డగా వేనోళ్ళ శ్లాఘిస్తున్నారు.

## ఓటర్లు నమోదుపై అవగాహన ర్యాలీ



**వెంకటాచలం నవంబర్ 9 ప్రభాతవార్త:** ఓటర్లు నమోదుపై కేంద్ర ఎన్నికల కమిషన్, జిల్లా కల్కర్ అదేశాలు మేరకు, ఓటర్ల నమోదు అది కారి, , స్పెషల్ కలెక్టర్ ఎమ్, విసుదాకర్ తెలిపారు. వెంకటాచలంలో బుదవారం ఓటర్ల నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించి నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓట ర్లు నమోదు చేసుకోవాలన్నారు ప్రతి మూడు నెలలకు ఒక్కసారి ఓటర్లు నమోదు చేసు కునేందుకు అవకాశము కల్పించారు. విద్యార్దులతో ఓటర్లు నమోదుపై అవగాహన కల్పించారు తహశీల్దార్ నాగరాజు, ఎన్నికల డీటి, విజయకుమార్. ఆర్ఐలు శివకుమార్, గణేష్, తదితరులు పాల్గోన్నారు.

## ముగిసిన గడపగడపకు ప్రభుత్వం

**మనుబోలు, నవంబరు 9 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వల్లనే ఆర్థిక స్వావలబన చేకూరిందని మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి తెలిపారు. 1, 2సచివాలయాల పరిధిలో ఆది వారం నుండి ప్రారంభమైన గడపగడపకు మన ప్రభుత్వ కా ర్యక్రమం బుధవారం మధ్యాహ్నంతో ముగిసింది. మంత్రి మాట్లా డుతూ గ్రామాలలో ప్రజలు సంతృప్తిగా వున్నారని చెప్పారు. సంక్షే మ పథకాలు నేరుగా ఇంటికి చేర్చిన ఘనత ముఖ్య మంత్రి జగ న్మోహన్‌రెడ్డికే సాధ్యమైందని తెలిపారు. ఇదిసచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వల్లే సాధ్యమైందన్నారు. దాదాపు 18 వేల కోట్ల రూ పాయలు ముఖ్యమంత్రి ప్రజల సంక్షేమానికే ఖర్చు పెడుతున్నా రన్నారు. గతంలో ఇంత పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు కాలేదన్నారు. తహశీల్దార్ సుధీర్, ఎంపిడివో జి.వెంకటేశ్వర్లు, ఏరి యా కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఎపియం రాజమ్మ, వైసిపి నాయకులు గుండాల ఆదినారాయణ, వల్లూరు హర్షవర్దన్‌రెడ్డి, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, జి.రమణయ్య, పాల్గొన్నారు.

## మురికి కూపాల్లో మగ్గుతున్న బాల్యం



**నెల్లూరు టౌన్, నవంబరు 9, ప్రభాతవార్త:** పాఠశాలల్లో ఉండాల్సి న బడి ఈడు పిల్లలు డంపింగ్ యార్డులలోను, చెత్త కుప్పల్లోనూ వ్యర్థ పదార్థాలు సేకరిస్తూ కనిపిస్తున్నారు. ఈ కోవకు చెందిన వారు అధిక శాతం యానాదులు, చల్లా యానాదుల పిల్లలే. షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు చెందిన ఈ రెండు వర్గాలకు చెందిన పిల్లలు నిత్యం వ్యర్థ పదార్థాలు సేకరిస్తూ వాటిని విక్రయించి జీవనం సాగిస్తున్నారు. బాలకార్మిక నిర్మూలన వ్యవస్థ ప్రత్యేకంగా వీరి కోసం ఐటిడిఏ ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఏర్పాటు చేసి ఉన్నప్పటికీ పని చేసేది మాత్రం అంతంత మాత్రమే. యానాది, చల్లా యానాది గిరిజన తెగకు చెందిన అత్యంత వెనుకబడిన కుటుంబాలకు వీరి పిల్లలు విద్యా అవకాశాలు కల్పిస్తే మిగిలిన వారి కంటే అధికంగా ఉజ్వల భవిష్యత్తు ఉండే అవకాశం ఉన్నప్పటికీ ఈ విషయంపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో అధికారులు పూర్తి స్థాయిలో విఫలమవుతున్నారని విమర్శలు లేకపోలేదు. ఈ తెగకు చెందిన 14 ఏళ్ల లోపు పిల్లలు మత్తు పదార్థాలకు అలవాటు పడడం, వాటిని తీసుకునేందుకు వ్యర్థ పదార్థాలు సేకరించడంతో పాటు కొన్ని చెడు వ్యసనాలకు కూడాలోనవుతున్నారు. మరికొందరు బడి ఈడు పిల్లలు వివిధ దుకాణాల్లో పనులు చేస్తూ పూట గడుపుకుంటున్నారు. సంచార జీవుల్లా ఈ చిన్నారులు ఎక్కడ పడితే అక్కడ తల దాచుకుంటూ దుర్భర జీవితం గడుపుతున్నారు. స్వతంత్ర భారతదేశంలో నేటికీ చిన్నారులు ఇలా మూరికి కూపాల్లో వ్యర్థాలను సేకరిస్తూ ఒక్కో సారి తీవ్ర అనారోగ్యానికి లోనవుతున్న వీరి గురించి పట్టించుకునే నాథుడు కరువవుతున్నారని చెప్పవచ్చు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో ఉండాల్సి న బడి ఈడు పిల్లలు ఇలా మురికి కూపాల్లో చిత్తు కాగితాలు ఏరుకుంటూ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరి ఉన్నతికి ఎంతో ఖర్చు పెడుతున్నా ఆ దిశగా అధికారులు పని చేయకపోవడంతో వీరి జీవితాల్లో ఎలాంటి మార్పు కనబడడంలేదని విమర్శలు మెండుగా ఉన్నాయి. జిల్లాలో జాతీయ బాల కార్మిక నిర్మూలన పథకం, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయాలు, జిల్లా బాలల సంరక్షణ అధికారి వారి కార్యాలయం వీటి నిర్వహణకు అధికారులు, సిబ్బంది ఉన్నప్పటికీ వీరందరూ నామమాత్రంగానే పని చేస్తున్నారనే విమర్శలు సైతం లేకపోలేదు. జిల్లాలోని కొన్ని కార్యాలయాల్లో అధికారులు, సిబ్బందికి టీ గ్లాసులు సరఫరా చేస్తూ కనిపిస్తున్న ఘటన లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జిల్లా వ్యాప్తంగా ఐసిపియస్ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ చేపట్టి బడి ఈడు పిల్లలను గుర్తించి వారి కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి తగు చర్యలు చేపట్టాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉంది.



# కోడి గుడ్లు కాకులెత్తుకెళ్లాయి





**కోవూరు, నవంబరు9 ప్రభాతవార్త :** ఇదిసాంబారా..లేక కుర్మానా..మీ బిడ్డలకు అయితే ఇదే విధంగా వండి పెడతారా.. 150 మంది పిల్లలు ఉంటే 115 గుడ్లే వండితే మిగిలిన 35 మంది ఏంతినాలి.. ప్రభుత్వం ఏమో జగనన్న గోరుముద్ద పథకానికి కోట్లాది రూపాయల నిధులు వ్యయం చేస్తుంటే పలు పాఠశాలల్లో మాత్రం విద్యార్థులకు నీళ్ల కుర్మా , చిమిడిన పలావు, చాలినన్ని గుడ్లు కూడా ఇవ్వకపోతే వారిలో పౌష్టికాహార పాళ్లు ఎలా వస్తాయంటూ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని వేగూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్నభోజన పథక తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. మంగళవారం విద్యార్థులకు కుర్మా, కోడి గుడ్డు, వెజిటబుల్ పలావు మెనూలో అందించాల్సి ఉంది. అయితే ఈ పాఠశాలలో 150 మంది విద్యార్థులు ఉండగా.. కేవలం 115 గుడ్లు మాత్రమే ఏజెన్సీ వండి పెట్టడం గమనార్హం. దీనికి తోడు విద్యార్థులకు వడిండవచే కుర్మా కూడా నీళ్ల సాంబారులా ఉందే తప్ప కుర్మా లాగా లేదు. దీనికి తోడు వండి తెచ్చిన వెజిటబుల్ పలావ్ కూడా పూర్తిగా చిమిడిపోయి ఉంది. దీనిని ఎంపీడీవో శ్రీహరి తిని రుచి చేశారు. అసలు అది తినేందుకు సైతం బాగాలేదని ఎంపీడీవో చెప్పడంతో ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఏజెన్సీపైన, సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపైన ఆవేదన వ్యక్తం చేశారు. మన ఇంట్లో మన పిల్లలకు ఇదే విధంగా పెడతామా అంటూ ఆయన ప్రశ్నించారు. ఒక వైపు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న గోరుముద్ద పథకానికి కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తుండగా మరో వైపు పాఠశాలల్లో పలు ప్రాంతాల్లో ఏజెన్సీలు, ప్రధానో పాధ్యాయులు కుమ్మక్కై నాణ్యతలేని భోజనాన్ని , చాలినన్ని గుడ్లు కూడా అందించలేకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మాత్రం విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నా ఇక్కడ మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందన్నారు. పాఠశాల విద్యాకమిటీ ఏం చేయిస్తుంది, ప్రధానోపాధ్యాయులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ వారు తాము 150 గుడ్లు వండామని, 35 గుడ్లు మాత్రం కాకులు ఎత్తుకెళ్లాయని ఎమ్మెల్యేకే చెప్పడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎక్కడైనా 1,2, గుడ్లు కాకులు ఎత్తుకెళ్తాయి కానీ 35 గుడ్లు ఎలా ఎత్తుకెళ్తాయని ఏజెన్సీని ప్రశ్నించారు. అధికారులు మధ్యాహ్న భోజన పథకంపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ప్రభుత్వం ఉంది, తాము ఉన్నాము, అధికారులు ఉన్నారని , మీరు ఎవరికి భయపడాల్సి న అవసరం లేదని, ముఖ్యమంత్రి కేవలం మీ కోసమే నాడు-నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మార్చడమే కాకుండా బలవర్ధకమైన ఆహారం మీకు అందించేలా మెనూను కూడా పూర్తిగా మార్చి వేశారన్నారు. ఇప్పటికైనా మధ్యాహ్న భోజనపథకం ఏజెన్సీలు తమ తీరు మార్చుకుని నాణ్యమైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. 35 గుడ్లు కాకులు ఎత్తుకెళ్లారని చెప్పిన ఏజెన్సీని వెంటనే మార్చివేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఇక నుంచి ప్రజాప్రతినిధులు , అధికారులు, పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేపట్టి నాణ్యమైన భోజనం అందించేలా దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, ఆత్మ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, వైసీపీ నేతలు మహేష్ యాదవ్, సుధీర్, విజయసేనారెడ్డి, అమర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు శివకుమార్‌రెడ్డి, చిరంజీవి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ఇరిగేషన్ డీఈ కృష్ణమోహన్, వివిధ శాఖల ఏఈలు వెంకటేశ్వర్లు, పరమేశ్వరలింగం జగదీష్, భాస్కర్‌రెడ్డి, నల్లపరెడ్డి రాజేంద్రరెడ్డి, నల్లపరెడ్డి రాహీన్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీహరి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వలంటీర్లుతదితరులు ఉన్నారు.

# అక్షరచైతన్యాన్ని విజయవంతం చేద్దాం

**చేజర్ల, నవంబర్9, ప్రభాతవార్త:** నెల్లూరుజిల్లా కలెక్టర్ మానసపుత్రిక అక్షర చైతన్యం కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని చేజర్ల ఎంపిడిఒ ఎన్.విజయలలిత పేర్కొన్నారు. బుధవారం చేజర్ల మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మా ట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చినందువలన వారిని చైతన్యవంతుల్ని చేసినవారమవు తామన్నారు. ఉపాదిహామీ పథకంలో కూలీల్లో ఇప్పటికీ చాలామంది వేలిముద్రలు వేస్తున్నారని ఇకపై వేలిముద్రలు వేయకుండా అందరూ సంతకాలు చేసేలా చూడాలని ఆమె కోరారు. మండల విద్యాశాఖాధికారి పంచాగ్నుల కళాధర్ మాట్లాడుతూ అక్షర కేంద్రాలను ప్రతిరోజూ మహిళా సంరక్షణాకార్యదర్శి , వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పర్య వేక్షించాలన్నారు. కార్యక్రమాన్ని ద్విగ్విజయం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ ఎల్.రాంకుమార్ చదువుకుందాం అనే 1,2 వాచికాలపై శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో అందరిని నూరుశాతం అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,దీన్ని ఓ యజ్ఞంలా నిర్వ హిస్తే నూరుశాతం ఫలితాలను రాబట్టగలమని ఆయన పేర్కొన్నారు. మహిళాసంరక్షణా కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## 70 లక్షల రూపాయల నిధులతో బాలకృష్ణారెడ్డినగర్ అభివృద్ధి



**కావలి, నవంబరు 9 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని బాలకృష్ణారెడ్డినగర్‌లో సిసి రోడ్లు, డ్రైనేజి కాలువల అభివృద్ధికి 70 లక్షల రూపాయలు మొదటి విడతగా వెచ్చిస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం అధికారులు, వైసిపి నేతలతో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి బాలకృష్ణారెడ్డినగర్ వీధుల్ని పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడారు. మున్సిపాల్టీ పరిధిలోని 40 వార్డులకు సంబంధించి ఒక్కో వార్డుకు పది లక్షల రూపాయలు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి, పట్టణ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నామన్నారు. ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు పనిచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నారన్నారు. బాలకృష్ణారెడ్డినగర్‌లో సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, పబ్లిక్ హెల్త్ డిఇ విజయలక్ష్మి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయాలు కలుషితం చేస్తున్న పవన్‌కళ్యాణ్



**కావలి, నవంబరు 9 ప్రభాతవార్త** జనసేన పార్టీ నేత పవన్‌కళ్యాణ్ రాజకీయాల్ని కలుషితం చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. కావలి బాలకృష్ణారెడ్డినగర్‌లో బుధవారం మీడియాతో మాట్లాడారు. మెగాస్టార్ చిరంజీవి హుందాగా వుంటారన్నారు. పవన్‌కళ్యాణ్‌కు రాజకీయాలు తెలియదన్నారు. సినిమాలలో చేస్తున్న హీరో నటన రాజకీయాలలో చూపిస్తూ హేళనకు గురవుతున్నారన్నారు. తిక్కతిక్క చేష్టాలు చేస్తూ నోటికి వచ్చినట్లు మాట్లాడటం మంచి సాంప్రదాయం కాదన్నారు. పవన్‌కళ్యాణ్ సినిమాలలో హీరో అయితే సియం జగన్మోహన్‌రెడ్డి రియల్ హీరో అన్నారు. చీప్ రాజకీయాలకు పవన్‌కళ్యాణ్ స్వస్తి చెప్పాలన్నారు. ఆయన సియంకు అనర్హుడన్నారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో ఒక మహిళకు ఐదు లక్షలు ఇచ్చినట్లు ఆమె కొడుకు చనిపోతే తమ వల్ల చనిపోయినట్లు వీడియోలు రిలీజ్ చేయడం హాస్యాస్పదంగా వుందన్నారు. చంద్రబాబునాయుడు చంక నాకుతూ పవన్‌కళ్యాణ్ తిక్కతిక్క పనులు చేస్తున్నాడని దుయ్యబట్టారు. ప్రతిపక్షాల విమర్శలు పట్టించుకోకుండా అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. తమపై నిందలు వేస్తూ గిరే కార్యక్రమాలు చేపడితే తాము ఎదుర్కొనేందుకు సిద్ధమేనని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

**31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020**

**Ph No: 0891-2957044; Email Id: drtvpatnam-dfs.nic.in**

ఫామ్ - 17

**అమ్మకం ప్రకటన పరిష్కరించడం కొరకు ప్రకటన**

(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 53 చూడుము)

**ఓ.ఎ.నెం.2018 యొక్క 223లోని ఆర్.పి.నెం.2018 యొక్క433**

వీరి మధ్య

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాతినిధ్యం వహిస్తున్న చీఫ్ మేనేజర్, SARB, విశాఖపట్నం .... సర్టిఫికెట్ క్రెడిటార్

మరియు

**సిడిఆర్-1:** మెస్సర్స్ లక్ష్మి వెంకట సాయి రైస్‌మిల్ ఇండస్ట్రీస్, పార్టనర్‌షిప్ సంస్థ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : **శ్రీ బూదిద చంద్రశేఖర్ & పార్టనర్స్ శ్రీమతి బూదిద పద్మజ మరియు శ్రీ బూదిద లక్ష్మి వెంకట సుధీర్,** ఇంటి నెం.1-94, పోతిరెడ్డిపాలెం గ్రామం, కోవూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524137, సర్వేనెం.192/7,193/1, 193/3 పోతిరెడ్డిపాలెం గ్రామం, కోవూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524 137

**సిడిఆర్-2 :శ్రీ బూదిద చంద్రశేఖర్,** తండ్రి:వెంకయ్య, హెచ్.నెం.1-94, పోతిరెడ్డిపాలెం గ్రామం, కోవూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524 137

**సిడిఆర్-3 శ్రీమతి బూదిద పద్మజ,** భర్త: చంద్రశేఖర్, హెచ్.నెం.1-94, పోతిరెడ్డిపాలెం గ్రామం, కోవూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524 137

**సిడిఆర్-4 శ్రీమతి బూదిద లక్ష్మి వెంకట సుధీర్** తండ్రి:చంద్రశేఖర్, హెచ్.నెం.1-94, పోతిరెడ్డిపాలెం గ్రామం, కోవూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524 137.

.... సర్టిఫికెట్ డెబ్టార్స్

ఓ.ఎ నెం.**223/2018** ప్రకారం మీరు బకాయి పడిన **రూ.5,12,46,621/- ( అక్షరాల అయిదు కోట్ల పన్నెండు లక్షల నలభైఆరు వేల ఆరువందల ఇరవై ఒక్క రూపాయిలు మాత్రమే) అనగా 1) రూ.3,50,52,467/-10.20%** చొప్పున నెలసరి వడ్డీతో కలిపి వసూలు నిమిత్తం, **2) రూ.22,78,275/- తోపాటు 10.10%** చొప్పున నెలసరి వడ్డీతో కలిపి వసూలు నిమిత్తం **3) రూ.23,41,504/-తోపాటు 10.05%** చొప్పున నెలసరి వడ్డీతో కలిపి వసూలు నిమిత్తం **4) రూ.27,25,168/- తోపాటు 10.20%** చొప్పున నెలసరి వడ్డీతో కలిపి వసూలు నిమిత్తం **5) రూ.16,37,233/- తోపాటు 10.20%** చొప్పున నెలసరి వడ్డీతో కలిపి వసూలు నిమిత్తం **6) రూ.72,11,971/- తోపాటు 11.20%** చొప్పున తేది:01-03-2018 నుండి పైన తెలిపిన మొత్తముపై నెలసరి వడ్డీతో కలిపి వసూలు నిమిత్తం మహారాజ శ్రీ ప్రిసీడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ **తేది.21-08-2018** జారీచేయబడినది మరియు దిగువ సంతకందారు దిగువ తెలిపిన స్థిరాస్తులను అమ్మకం చేయుటకు ఆర్డర్ జారీచేసినారు.

పైన పేర్కొన్న సర్టిఫికేట్ డెబ్టార్ / ప్రతివాదులు, ఈ నోటీసు జారీచేసిన తేది నుండి 15వ రోజున లేదా ఆ తరువాత అమ్మకం ప్రకటనను రూపొందించటానికి మరియు నిబంధనను తెలియజేయదానికి నిర్ణయించటమైనదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన ఆస్తులు లేదా వాటి యొక్క ఏదేని భాగానికి అనుబంధంగా ఏవైన ఎన్‌కంబరెన్స్, ఛార్జీలు, క్లెయిమ్స్ లేదా ఏవైన మరియు చేపల చెరువులో పెరిగే భవిష్యత్ చేపలు, ఫీడ్ మరియు కెమికల్ స్టాక్, వినియోగ వస్తువులు, మోటారుతో కూడిన ఎరేటర్, జనరేటర్, మోటారు, ఇతర పరికరాలు మొదలైనవి మరియు పుస్తక డెబ్ట్స్ లావాదేవీలు ఉన్నచో దిగువ సంతకందారుని దృష్టికి తీసుకురావలసినదిగా కోరడమైనది.

షెడ్యూల్-"బి"

**ఐటమ్ నెం.1: తేది: 25-10-2029 వరకు లీజ్ హక్కు గల రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంటు నెం.3214/2011, తేది:31-12-2011** ప్రకారం **ఆస్తి:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, కోవూరు యస్ఆర్ఓ, కోవూరు మండలం, పోతిరెడ్డిపాలెం పంచాయితీ, పోతిరెడ్డిపాలెం గ్రామం, సర్వే నెం.192/7లోని ఎ.0.74 సెంట్లు మరియు సర్వే నెం.193/1లోని ఎ.1.26 సెంట్లు, సర్వే నెం.193/3లోని ఎ.0.97 సెంట్లు మొత్తం కలిపి ఎ.2.97 సెంట్లు లేదా 1.202 హెక్టార్ల భూమి. **హద్దులు: తూర్పు:** సంక్రాంతి మాలకొండయ్య మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** యద్దలపూడి రోశయ్య గారి ఆస్తి, **ఉత్తరం:** బూదిద చంద్రశేఖర్ గారి ఆస్తి.

**ఐటమ్ నెం.2: డిఫెండెంట్ 2 వారికి సంబంధించిన ఆస్తి: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంటు నెం.794/2003, తేది:17-06-2003 మరియు రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.2153/2011, తేది:26-08-2011 ప్రకారం:** నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, కోవూరు యస్ఆర్ఓ, కోవూరు మండలం, పోతిరెడ్డిపాలెం పంచాయితీ, పోతిరెడ్డిపాలెం గ్రామం సర్వేనెం. 81-ఎ-5, ఆర్‌యస్ నెం. 193/3లోని ఎ.0.97 సెంట్లు లేదా 0.388 హెక్టార్లు భూమి. **హద్దులు: తూర్పు:** సంక్రాంతి జనార్దన్ గారి రైస్‌మిల్ కొంతమేర మరియు సంక్రాంతి కళ్యాణి గారి రైస్ మిల్, **దక్షిణం:** కాలువ **పడమర:** బూదిద చంద్రశేఖర్ ఆస్తి, **ఉత్తరం:** బూదిద పద్మజ గారి ఆస్తి

**ఐటమ్ నెం.3: 2వ డిఫెండెంట్ వారికి సంబంధించిన ఆస్తి: రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.1767/2010, తేది:09-08-2010 మరియు రిజిస్టర్డ్ రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంటు నెం.2156/2011, తేది:26-08-2011 ప్రకారం:** నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, కోవూరు యస్ఆర్ఓ, కోవూరు మండలం, పోతిరెడ్డిపాలెం పంచాయితీ, పోతిరెడ్డిపాలెం గ్రామం సర్వేనెం. 192/7 లోని ఎ.0.74 సెంట్లు మరియు సర్వే నెం.193/1లోని ఎ.1.26 సెంట్లు మొత్తం కలిపి ఎ.2.00 సెంట్లు లేదా 0.800 హెక్టార్లు భూమి. **హద్దులు: తూర్పు:** సంక్రాంతి మాలకొండయ్య మరియు ఇతరుల ఆస్తి **దక్షిణం:** రోడ్డు **పడమర:** యద్దలపూడి రోశమ్మ గారి చెందిన ఆస్తి **ఉత్తరం:** బూదిద చంద్రశేఖర్ గారి ఆస్తి . పైన తెలిపిన ఆస్తి నెం.2 మరియు 3 యొక్క మొత్త విస్తీర్ణం ఎ.2.97 సెంట్లు అందు గల రైస్ మిల్.

**(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 9 నవంబర్ 2022న జారీచేయబడినది).**

**సం/- (జి. వాసుదేవనాపు )**

**రికవరీ ఆఫీసర్-I, డెబ్ట్స్ రికవరీ ట్రిబునల్, విశాఖపట్నం**

## కబడ్డీ సెలక్షన్స్‌కు కావలి శ్రీ చైతన్య విద్యార్థులు



**కావలి, నవంబరు 9 ప్రభాతవార్త** నెల్లూ రులో జరిగిన అండర్-19 కబడ్డీ సెల క్ష న్స్‌లో నెల్లూరు జిల్లా టీముకు కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కళాశాల విద్యా ర్థులుముత్యం పవన్‌కుమా ర్, పి.ఏకనాథ్, సి.హెచ్.ఆషలు ఎంపికయ్యారు. ఎంపికైన ఈ విద్యార్థుల్ని కోచింగ్ ఇచ్చిన పిడి వెంకటేశ్వర్లు, కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.

## ప్రభుత్వ హైస్కూలులో కాకాణి ముందస్తు జన్మదిన వేడుకలు



**మనుబోలు, నవంబరు 9 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్దులందరికి పౌష్టికాహారం అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్దన్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు విద్యార్థుల సమక్షంలో 50 కేజీల కేక్ కట్ చేసి జరుపుకున్నారు. నవంబరు 10వ తేది కాకాణి జన్మదినాన్ని ముందుగా ఇక్కడ జరుపుకోవడం విశేషం. ఈ సందర్బంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాఠశాల విద్యార్దులకు వంటకు సంబంధించిన పాత్రలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు వెంకటాచలం మండలం చెముడుగుంట గ్రామ హైస్కూలులో రాగి జావను ప్రయోగాత్మకంగా ప్రారంభించినట్లు తెలిపారు. తాను జెడ్పీ చైర్మన్‌గా వున్నప్పుడు పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్, అల్పాహారాన్ని అందజేసిన విషయాన్ని గుర్తు చేస్తూ సర్వేపల్లి నియోజకవర్గం మొత్తం విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇవో చిరంజీవి, ఆర్‌జెడి సుబ్బారావు, జెడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ, ఎంపిపి గుండాల వజ్రమ్మ, వైసిపి సీనియర్ నాయకులు చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్, వైసిపి నాయకులు ముంగర రవీంద్రరెడ్డి, ఎంపిటిసిలు దువ్వూరి రాజేశ్వరి, తుపాకుల కల్పన, హెచ్‌యం దేవిడ్‌ల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి జన్మదినోత్సవం ఆకర్షణగా నిలిచింది. బాలికల నృత్యాలు, పిఎస్ టీచర్ మామిడూరు రాధయ్య కవితలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## టిడిపి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి



**కావలి రూరల్, నవంబరు 9 ప్రభాతవార్త** తెలుగుదేశ ప్రభుత్వంలోనే గ్రామాలు సస్యశ్యామలంగా వుంటూ అభివృద్ధి చెందాయని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె పంచా యతీ లోని రామాలయం గుడి వద్ద నుండి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలేపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న బాదుడే బాదుడు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఓటరు జాబితాపై అవగాహన కలిగి వుండాలన్నారు. బూత్ కన్వీనర్లు ప్రతి ఓటరుతో మమేకమై వుండాలన్నారు. మాలేపాటి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యతరగతి ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో రోడ్లపై గంపెడు మట్టి కూడా పోసిన పాపానపోలేదని దుయ్యబట్టారు. ఈ పంచాయతీలో జరిగిన అభివృద్ధి అంతా తెలుగుదేశం పాలనలోనే జరిగిందని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో నడిపిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. రాబోయే ఎన్నికలలో టిడిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల రామకృష్ణ, ఉప్పాల వెంకట్రావు, టిడిపి నాయకులు మోర్ల వెంకట్రావు, దేవరకొండ కోటేశ్వరరావు, సూరిశెట్టి సురేష్, ఉదయగిరి కోటేశ్వరరావు, శ్రీహరి, బ్రహ్మయ్య, ఎంపిటిసి జంపాని శ్రీనివాసులు, ఉప్పాల మాలకొండయ్య, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి ఉప్పుటూరి బాలగురుస్వామి, పెనుబాపల వెంకటేశ్వర్లు, పులి సుధాకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాండ్ర సతీష్ సేవలు ప్రశంసనీయం



**బిట్రగుంట, నవంబరు 9 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరంకు చెందిన కాండ్ర సతీష్‌నాయుడు ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో అనాధ బాలలకు, రోగులకు ప్రతి నెల 15 వేల రూపాయల విలువ కల్గిన నిత్యావసర వస్తువులు అందించి దాతృత్వాని చాటుకోవడం ప్రశంసనీయమని మాజీ ప్రభుత్వ ప్లీడర్ పోట్లూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదరణ కేంద్రంలో బుధవారం కాండ్ర సతీష్‌నాయుడు సమకూర్చిన నిత్యావసర వస్తువుల్ని ఆదరణ కేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావుకు అందజేశారు. తమ ఆదరణ కేంద్రానికి సతీష్‌నాయుడు పలు విధాల తోడ్పాటునందించినందుకు ఈ సందర్భంగా ఆదరణ కేంద్ర డైరెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకుడు బాపట్ల వెంకటపతి, జయంపు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సేవారత్న నేషనల్ అవార్డుకు శేషాద్రి ఎంపిక



**బిట్రగుంట, నవంబరు 9 ప్రభాతవార్త** ఆలిండియా బహుజన సాహతీయ అకాడమి సేవారత్న నేషనల్ అవార్డు 2022కు బోగోలుకు చెందిన మద్దిబోయిన శేషాద్రిని ఎంపిక చేసినట్లు బహుజన సాహతీయ అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఆహ్వానపత్రాన్ని పంపారు. ఈ నెల 13వ తేదిన ఢిల్లీలో ఆలిండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫెరెన్స్ సందర్భంగా ఈ అవార్డుని ప్రదానం చేయనున్నట్లు ఆ ఆహ్వానపత్రంలో పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడంతో పాటు పలు సంఘ సేవకులకు, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి ఏడాది ఈఅవార్డుకు ఎంపిక చేయడం ఆనవాయితీగా వస్తుంది. బహుజన సాహతీ అకాడమి సేవారత్న నేషనల్ అవార్డుకు తనను ఎంపిక చేయడంతో శేషాద్రి జాతీయ, రాష్ట్ర, జిల్లా సాహితీ అకాడమి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు చిన్న అన్నలూరులో గడపగడపకూ మన ప్రభుత్వం

**కలిగిరి, నవంబర్9, ప్రభాతవార్త**; కలిగిరి మండలం చిన్న అన్నలూరు పంచాయితీలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందనికుడుముల దిన్నిపాడు సింగిల్ విండో అధ్యక్షులు మొలకా శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొంటారన్నారు. ఇదే కార్యక్రమంలో మొదటిగా సచివాలయ నూతనభవన ప్రారోబోత్సవం, అనంతరం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు,కార్యకర్తలు మేకపాటి అభిమానులు ప్రజలు విరివిగా పాల్గొనాలని తెలిపారు.

## కొత్తూరులో బోరు రిపేరుసారూ!

**కలిగిరి, నవంబర్ 9, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలోని వెలగపాడు పంచాయితీ ,కొత్తూరులో బోరు రిపేరుతో ప్రజలు నీటి అవస్తలు పడుతున్నారు. కొత్తూరులో వాటర్ స్కీం బోరు చెడిపోయి పదిహేజు రోజులుగా ప్రజల అవసరాలకు నీరులేక ఇబ్బందులు పడుతున్నారు. పంచాయితీ వారు గత10రోజులక్రితం మోటారు రిపేరు చేసినా అది రెండురోజులకే మరలా చెడిపోడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు చెబుతున్నారు.దీనిపై వెంటనే అదికారులు చర్యలు తీసుకొని నీటికష్టాలు తీర్చాలన్నారు.ఇదే విషయం మండల యంపిడిఓని ప్రభాతవార్త వివరణకోరగా మోటారు చెడిపోయిన విషయం తన దృష్టికి రాలేదని విచారించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## వృద్ధులకు మంచి సౌకర్యాలు కల్పించాలి




కోవూరు, నవంబరు9 ప్రభాతవార్త: వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు సంబంధిత నిర్వాహకులు మంచి సౌకర్యాలు కల్పించడమే కాకుండా వారికి నాణ్యమైన భోజనం అందించేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని లోక్ అదాలత్ సభ్యులు న్యాయవాది వి. రాంబాబు తెలిపారు. కోవూరులోని శాంతిన గంలో ఉన్న శ్రీలక్ష్మీ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాన్ ఇండియా అవుట్ రీచ్ సర్వీసెస్ వారి సహకారంతో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు చైతన్య, వృద్ధులు ఉన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్పలకు ఉచిత అన్నదానం



**కోవూరు, నవంబరు9ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామ దేవతా నాగవరపమ్మ దేవస్థానంలో అయ్యప్పలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వామికి , గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బుధవారం ఉచిత అన్నదానానికి ఉభయకర్తగా వినాయక స్వీట్స్ అధినేత శివకుమార్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## ఆకట్టుకున్న ర్యాలీ




కోవూరు, నవంబరు9ప్రభాతవార్త : కోవూరులోని కోర్టు ప్రాంగణంలో బుధవారం జాతీయ లీగల్ లిటరసీ డేను పురస్కరించుకుని ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సి. మురళీధర్ , న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

## ఎన్‌సిసి క్యాడెట్లు నైతిక, సామాజిక, జీవిత సమస్యలపై అవగాహన కలిగి వుండాలి



**కావలి రూరల్, నవంబరు 9 ప్రభాతవార్త** ఎన్‌సిసి క్యాడెట్లు శిక్షణతో పాటు నైతిక, సామాజిక, జీవిత సమస్యల పట్ల అవగాహన కలిగి వుండి చైతన్యవంతులు కావాలని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద తెలిపారు. కావలి రూరల్ మండలం ముసునూరు టోల్‌ప్లాజా సమీపంలోని ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు ప్రాంగణంలో బుధవారం సిఏటిసి బిఎన్‌సిసి క్యాంప్ ఎన్‌సిసి క్యాడెట్స్‌కు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శారద ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక చైతన్యం, మహిళల పరిస్థితిపై వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. కౌమార యవ్వన దశలలో వున్న ఎన్‌సిసి క్యాడెట్లు తమ క్యాంప్‌లలో శిక్షణ పొందడం ఎంతో ప్రయో జనకరమన్నారు. మహిళా చట్టాలను తెలుసుకొని సహాయ పడాలన్నారు. అనంతరం అగ్నిమాపక అధికారులు, సిబ్బంది పాల్గొని మాక్ కార్యక్రమం నిర్వహించారు. అగ్నిప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. 500 మంది వివిధ జిల్లాల నుండి వచ్చిన ఎన్‌సిసి క్యాడెట్లు ఈ క్యాంప్‌లో పాలొన్నారు. ఎన్‌సిసి అధికారులు, క్యాంప్ పర్యవేక్షణాధికారి ఎస్.కె.షరీఫ్, ఎన్‌సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## క్రీడాపోటీలు ప్రారంభం



**వింజమూరు,నవంబర్9,ప్రభాతవార్త:** వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో క్రీడా ప్రాంగణంలో బుధవారం నియోజకవర్గ స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి మాలకొండలరావ్, స్థానిక ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్యలు పోటీలను ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ అండర్ 14,17 బాలబాలికల అథ్లెటిక్స్ సెలక్షన్‌ట్రైల్స్ నిర్వహించారు. బుధవారం ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని పాఠశాల పిడి ఎన్.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 10వ తేదీ గురువారం కబడ్డీ, ఖోఖో , వాలీబాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్ క్రీడల్లో అండర్ 14,17 బాల బాలికలకు ఎంపిక చేపడుతుందన్నారు. 11వ తేదీ శుక్రవారం బాల్‌బాడ్మింటన్, టెన్నికాయిట్, యోగాలో ఎంపికలు జరుగుతాయన్నారు. ఈ సెలక్షన్ కమిటీలో పిఇటిలు మాచర్ల, వెలుగోటి కృష్ణ, ఇతర మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్‌మెటీరియల్ పంపిణీ




**వింజమూరు,నవంబర్9,ప్రభాతవార్త:** వింజమూరు మండలం గుండెమడకల ఉన్నతపాఠశాలలో 10వ తంగతి చదువుతున్న విద్యార్థులకు ఆంగ్లమాధ్యం మెటీరియల్‌ను ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయుడు వెంకటసుధాకర్ తన సొంత నిధులు 12వేల రూపాయలను వెచ్చించి విద్యార్థులకు ఇంగ్లీష్‌మెటీరియల్‌ను అందజేశారన్నారు. ఈమెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ చిరుసాయాన్ని అందించిన ఉపాధ్యాయుడు సుధాకర్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాదెండ్ల చెంచయ్య, కోలా మాల్యాద్రి, చెంచయ్య , విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షర చైతన్యంపై అవగాహన



**సీతారామపురం నవంబర్ 9 ప్రభాతవార్త** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఇన్‌చార్జి ఎంపిడిఒ హైజాక్‌ప్రవీణ్ ఆద్వర్యంలో అక్షర చైతన్య ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ అంకారావు సమక్షంలో అక్షర చైతన్యం-2 కార్యక్రమం గురించి మండలంలోని అన్ని సచివాలయాలకు సంబంధించిన వెల్ఫేర్,అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు మహిళా శిశు సంక్షేమ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వాలింటరీల ద్వారా నిరక్షరాసులను గుర్తించి కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకొని అందరికి నూరుశాతం అక్షరాస్యులగా తయారు చేయాలని ఆయన సూచించారు.ప్రతి ఒక్కరు చదవడం రాయడం నేర్చుకునే విధంగా వాలింటరీల ద్వారా నేర్పించాలని పేర్కున్నారు.జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో బాగంగా ప్రతి ఒక్క నిరక్షరాసుడ్ని అక్షరాస్యుడుగా మార్చి మనిషికి ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి భార్గవి,వెల్ఫేర్ అసిస్టెంట్లు,ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు,మహిళా పోలీసులు పాల్గోన్నారు.

## మున్సిపల్ కార్మికుల డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మె బాట



**కావలి, నవంబరు 9 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ కార్మికుల డిమాండ్లను నెరవేర్చకపోతే ఏ నిమిషంలోనైనా సమ్మె బాట పడతామని కార్మిక నేతలు హెచ్చరికలు చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ బి.శివారెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, సిపిఐ నాయకులు కె.నాగరాజు, జి.రాజేష్, జి.అంకయ్య, గుర్రం వేణులు పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైనా తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈఎస్ఐ, ఈపాస్ కార్డులు ఇవ్వాలన్నారు. యుఎఎన్ నెంబరుకు కార్మికుల ఆధార్ లింక్ చేయాలన్నారు. డైలీ కార్మికులను అప్కాస్ నందు చేర్చి జీతం 12 వేలు, హెల్త్ అలవెన్స్ ఆరు వేలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాల కారణంగా తొలగించిన కార్మికుల ఈపిఎస్ సెటిల్‌మెంట్ చేయాలన్నారు. వారి స్థానంలో వారి పిల్లలను అప్కాస్‌లో పెట్టుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు ప్రభుత్వ జివో ప్రకారం జీతాలు ఇవ్వాలన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కార్మికుల కనీస వేతనం 24 వేలు ఇవ్వాలన్నారు. ఔట్ సోర్సింగ్, పారిశుధ్య కార్మికులందరికి కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు, యూనిఫామ్ వెంటనే ఇవ్వాలన్నారు. కార్మికులందరికి మాస్క్‌లు, గ్లౌజులు, రక్షణ పరికరాలు ఇవ్వాలన్నారు. డ్రైవర్ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, ఇపిఎఫ్‌లు వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలన్నారు. 15 రోజుల్లో ఈ డిమాండ్లు అన్ని పరిష్కరించకపోతే సమ్మె చేపడతామని హెచ్చరికలు చేశారు.

## ఎపిపిఎస్‌సి గ్రూపు2 పరిక్షలకు ఉచిత శిక్షణ

**మర్రిపాడు,నవంబర్9,ప్రభాతవార్త:** నెల్లూరుజి ల్లా లోని ఏదైనా డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ యు వకులకు స్వర్గీయ మేకపాటి గౌతంరెడ్డి జ్ఞాపకార్థం తో ఎపిపిఎస్‌సి గ్రూప్-2 పరిక్షలకు గుంటూరులోని టార్గెట్ ఐఎఎస్ అకాడమి వారి సహకారంతో లైవ్‌ఆన్‌లైన్ ద్వారా ఉచితశిక్షణ

ప్-2 పరిక్షలకు గుంటూరులోని టార్గెట్ ఐఎఎస్ అకాడమి వారి సహకారంతో లైవ్ ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ కల్పిస్తామని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి తెలిపారు. ఆసక్తిగల వారు నెల్లూరు జిల్లాలో ఉన్న డిగ్రీ చదివిన నిరుద్యోగ యువతీ యువకులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి నుండి ఒక లెటర్, తమ విద్యార్హత వివరాలతో నవంబర్ 10నుండి 19వ తేదీవరకు టార్గెట్ ఐఎఎస్ అకాడమీ గుంటూరులో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఇంటర్వ్యూలో మెరిట్ మార్కులు సాధించిన వారికి నవంబర్ 20నుండి కేవలం శిక్షణ మాత్రమే కల్పించబడుతుందనా న్నరు. వివరాలకు 9030562728, 9440989629 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని వారు తెలిపారు

**CHANGE OF NAME**
I, PINNIBOINA LAKSHMI W/o. PINNIBOINA SUBBARAMAIAH (Old Name) resident of Gudipadu (V), A.S.Peta(M), SPSR Nellore Dt. (A.P) Shall henceforth be Known as
**BATTALA LAKSHAMMA**
W/o.Pinniboina Subbaramaiah (New Name)

**దస్తావేజు పోయినది**
నా క్లయింటు రేమాల వెంకట అనురాధ, భర్త వెంకట నిశ్చలకుమార్ రెడ్డి ఇచ్చిన సంజాయిషీ మేరకు నా క్లయింటు పొలము యొక్క లింకు దాక్యుమెంట్లు నెం.682/ 1993 మరియు 807/1983 చేజర్ల బస్టాండు వద్ద జెరాక్స్ సెంటర్ నందు పోయినది. ఎవరికైనా ఈ దాక్యుమెంట్స్ దొరికినయెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించవలసినదిగా కోరుచున్నాం.
రేమాల వెంకట అనురాధ
సెల్ నెం. 9398268814
సం/- ఐ.నరసింహారావు B.A., B.L
అడ్వకేట్ & నోటరీ
సెల్ నెం. 9848414967

## వ్యాసరచన విజేతలకు బహుమతి ప్రధానం

**ఉదయగిరి నవంబర్ 9 ప్రభాతవార్త** పోలీసుల అమరవీరుల వారోత్సవాలలో భాగంగా మారుతున్న కాలంలో పోలీసుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఐ అంకమ్మ బహుమతులు ప్రధానం చేశారు. ఉదయగిరి పట్టణంలోని ప్రగతి జూనియర్ కాలేజిలో మొదటి బహుమతి కంభంపాటి జయశ్రీ,రెండోవ బహుమతి షేక్ సాధియా,మూడోబహుమతి షేక్ జాస్మిన్ లకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించాలని ఎస్ఐ అంకమ్మ విద్యార్థులకు సూచించారు. గెలుపొందిన విద్యార్థులకు కాలేజి సిబ్బంది మొయినుద్దీన్, బాస్కర్ ,మౌలాలి,షబ్బీర్, రాజశేఖర్‌రెడ్డి, పలువురు సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## సింగారెడ్డి డ్రెయిన్‌లో పూడికతీత



**వెంకటాచలం నవంబర్ 9 ప్రభాతవార్త** మండల పరిదిలోని నిడిగుంటపాళెంలో ఉన్న సింగారెడ్డి డ్రైయిన్ పూడికతీత పనులను చేపట్టారు.సింగారెడ్డి డ్రైయిన్‌ను పూడ్చి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టుతున్నారని ఇరిగేషన్,రెవిన్యూ అదికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో రైతులు,గ్రామానికి చెందిన కుంచె శ్రీనివాసులు యాదవ్ కోర్టును అశ్రయించారు.హైకోర్టు ఆదేశాలతో రంగములోకి దిగిన ఇరిగేషన్,రెవిన్యూ అదికారులు సింగారెడ్డి డ్రైయిన్‌ను సర్వే నిర్వహించి కాలువ హద్దులు ఏర్పాటు చేశారు.మంగళవారం నుంచి కాలువ పూడికతీత పనులు చేపట్టారు.సర్వే ప్రకారం కాలువ అక్రమణలు తొలిగించకుండా నామమాత్రముగా కాలువలో పూడికతీత పనులు చేపట్టారు.

## చెత్తనుండి సంపద కేంద్రం పరిశీలన



**సీతారామపురం నవంబర్ 9 ప్రభాతవార్త** మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామంలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్నిబుధవారం ఇఒపిఆర్‌డి ఎన్ భార్గవి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతుఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాన్ని తప్పనిసరిగి నిర్వహించాలని సేంద్రియ ఎరువుల తయారీ ద్వారాపంచాయితీ ఆదాయం పెంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వానపాములను వదలడం జరిగింది. సచివాలయ సిబ్బంది వాలింటరీలు అందరు జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమాన్ని సక్రమంగా అమలు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. తడిచెత్త,పొడిచెత్తను వేరుచేయాలని గ్రీన్ అంబాస్‌డిర్లు ఇచ్చిన పరికరాలను వాడి సెకండ్‌లెవల్ సిగ్రేషన్‌ను వేగవంతం చేయాలని అన్నారు.గ్రామాలలో రోడ్డుపక్కన చెత్త వేయకుండా చెత్తనుండి సంపద కేంద్రానికి తరలించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జోత్స్న,గ్రీన్ అంబాసిడర్లు, తదితరులు పాల్గోన్నారు.

## ఎస్‌జిఎఫ్ క్రీడాజట్ల ఎంపికలు



**నెల్లూరు,నవంబరు9 ప్రభాతవార్త-విద్య** అండర్-14 స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నెల్లూరునగర, రూరల్ మండలాల్లోని 14నుండి 17 సంవత్సరల వయస్సు కలిగిన 6నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అథ్లెటిక్స్, యోగా, ఖోఖో, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్, క్రీడల్లో పోటీలను నిర్వహించిన క్రీడా జట్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖఅదికారి బి.తిరుపాలు పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ కె.ప్రసాద్, బివిఎస్ నరసింహరావు, కార్యదర్శి ఫజల్ అలీ, జిల్లా వ్యాయామవిద్య ఉపాధ్యాయసంఘం కార్యదర్శి థామస్ పీటర్, తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేయండి



**వరికుంటపాడు, నవంబర్9, ప్రభాతవార్త:** జాతీయ ఉపాదిహామీపదకంలో పనిచేసే సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని ఎ.పి.ఒ శ్రీనివాసులు అన్నారు.బుధవారం స్థానిక శ్రీశక్తి భవన్‌లో టి.ఎ. లు,ఫీల్డ్‌అసిస్టెంటులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022,23 ఆర్థిక సంవత్సరానికిగాను నూతన పనులు గుర్తింపులో సిబ్బంది నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.నిర్లక్షంగా వ్యవహరించే ఫీల్డ్ అసిస్టెంట్లపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. పద్ధతి మార్చుకోకపోతే ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళుతా మన్నారు.సమావేశాలకు ఫీల్డ్ అసిస్టెంట్లు డుమ్మా కొడుతుండడంతో ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో ఇ.సి హజరత్,టి.ఎలు సిబ్బందిపాల్గొన్నారు.

## జొన్నవాడ ఆలయ ఛైర్మన్ పుట్టా అన్నదానం



**బుచ్చి నవంబర్ 9 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని నాగమాంబాపురం విలియమ్స్‌పేట ( కొట్టా లు) గ్రామంలో పుట్టా సుబ్బమ్మ మొదటి వర్ధంతి వేడుకలను కుమారుడు పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యం నాయుడు ఘనంగా నిర్వహించారు.తల్లిదండ్రుల విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగాపెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యలు భార్య పుట్టా లక్ష్మీకాంతమ్మ, ( కౌన్సిలర్),కుమారుడు ప్రదీప్, ఆయన సతీమణి గోపికుమారి, కూతురు డాక్టర్ ప్రతిమ,అల్లుడు హరిష్, సోదరి సీతారావమ్మ, బావ వెంకటేశ్వర్లు,సహల్,యగాక్షి, సుశీత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మేలు జాతి దూడల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**కోవూరు, నవంబరు9ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో మేలు జాతి దూడల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని డీఎల్‌డీఊ ఛైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ తెలిపారు. కోవూరులోని కొత్తూరు గ్రామంలో ఉన్న డీఎల్‌డీఏ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం అల్లూరు, వెంకటాచలంలోని పాడి రైతులకు చింతలదేవి ఫారంలోని ఒంగోలు జాతి మగ దూడలను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మగ దూడలను రైతులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా టీఎంఆర్ ఫీడ్ మందులను కూడా సబ్సిడీపై రైతులకు అందజేస్తున్నామని, ఈ అవకాశాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు మాట్లాడుతూ పాడి రైతులు మేలుజాతి పశుఉత్పత్తిపై దృష్టి సారించి సెక్స్‌డ్ సెమన్ ద్వారా అవగాహన చేసుకుని పాల ఉత్పత్తిని ఘననీయంగా పెంచాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య, డీఎల్‌డీఏ డైరెక్టర్ మల్లికార్జున, డాక్టర్ నరేష్, తదితరులు ఉన్నారు.

## మెరుగైన పారిశుధ్య నిర్వహణకు కృషి చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 9, ప్రభాతవార్త:** వర్షాకాలపు సమస్యలను దృష్టిలో ఉంచుకుని పట్టణ శివారు ప్రాంతాల్లోని అన్ని సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్యదర్శులు స్థానికంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు కృషి చేయాలని, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్ర స్థాయి వరకు ప్రజల సంక్షేమం అందేలా బాధ్యత వహించాలని కమిషనర్ డి.హరిత సూచించారు. స్థానిక 1/1, 1/2 కోడూరుపాడు సచివాలయాన్ని కమిషనర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేశారా అని విచారించారు. కమర్షియల్ ఆస్తి పన్నులతో పాటు, ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులకు ఆదేశించారు. మంచినీటి కొళాయిల నూతన కనెక్షన్ల మంజూరుకు ప్రజల్లో అవగాహన పెంచాలని, అనుమతులు లేని కనెక్షన్లపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించాన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ప్రతి రోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జానా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పందుల నియంత్రణకు కఠిన చర్యలు



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 9, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన సమస్యగా మారిన పందుల బెడదను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోనున్నామని కమిషనర్ డి.హరిత తెలియజేశారు. పందుల పెంపక యజమానులతో గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పందుల పెంపకం కోసం నగరపాలక సంస్థ ప్రత్యేకంగా కేటాయించిన ప్రాంతాలలోనే వాటి జీవనం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్పొరేషన్ రూపొందించిన ఆదేశాలను పందుల పెంపక యజమానులు ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పందుల పెంపకానికి అవసరమైన అన్ని వసతులను తాము సూచించిన ప్రాంతాలలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కల్పిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పందుల పెంపక యజమానులకు కమి షనర్ సూచించారు. అనంతరం అధికారులతో సమావేశమైన కమిషనర్ యూజర్ చార్జీల వసూళ్లను వేగవంతం చేయాలని, శానిటరీ కార్యదర్శుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు. సచివాలయాల వారీగా కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి నిరంతరం పూర్తి చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ అభివృద్ధి పనులు ప్రజలు చెల్లిస్తున్న పన్నులతోనే సాధ్యపడుతు న్నాయని పన్ను చెల్లింపుదారులకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. వర్షాకాలపు సమస్యలను పూర్తి స్థాయిలో అధిగమించేందుకు కాలువల్లో పూడికతీత పనులు, దోమల నిర్మూలనకు అవసరమైన ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వంటి చర్యలను పటిష్టంగా చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో రావూస్ విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,నవంబరు9 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ ప్రథమసెమిస్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్‌డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. బిఎస్సీ ఎమ్మెస్సీఎస్ విభాగంలో కె.సాయిలక్ష్మీ , ఎండి జాకీరా లు99.8శాతం మార్కులతో ఉత్తమ ర్యాంకులు సాధించగా బిసిఏలో డి.మన్యుతేశ్వరి98శాతం మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. బికాం కంప్యూటర్స్ విభాగంలో ఎస్‌కె.సల్మా97శాతం బిబిఏలో లిఖిత కామాషి 94శాతం, బి.శిరీషా, కరిష్మాసుతార్, ఎస్.లక్ష్మీ నరసింహ లు 93శాతం మార్కులు సాధించారు. బిఎస్సీ ఎల్ఎస్‌లో వి.వంశీప్రియ90శాతం మార్కులు సాధించి సత్తా చాటారు. ఈసందర్భంగా స్థానిక కళాశాలలో బుధవారం ర్యాంకర్లకు అభినందన కార్యక్రమ్నాన్ని నిర్వహించారు. రావూస్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు, డైరెక్టర్ వై.శివసంకేత్‌లు ర్యాంకర్లకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ శివారెడ్డి, ప్రిన్సిపాల్ షరీఫ్, డీన్ సుందర్, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో కాటంరెడ్డి జన్మదిన వేడుకలు



**అల్లూరు, నవంబరు 9 ప్రభాతవార్త** కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం అల్లూరులోని కాటంరెడ్డి నివాసంలో అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి పేరు మీద వినాయక స్వామి దేవస్థానంలో కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోసల గోపాల్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, ఆల్తూరు సతీష్‌కుమార్‌రెడ్డి, ఎర్రటపల్లి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాటంరెడ్డి అభిమానులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విష్ణువర్ధన్‌రెడ్డి 64వ జన్మదిన వేడుకలను విష్ణువర్ధన్‌రెడ్డి అందుబాటులో లేకపోయినా కార్యకర్తలు, నాయకులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకోవడం సంతోషంగా వుందన్నారు. ప్రజల తరపున పోరాడే విష్ణువర్ధన్‌రెడ్డిని మరొక సారి శాసనసభ్యులుగా ఎన్నుకునేందుకు అభిమానులు చూపుతున్న ప్రేమాభిమానాలే అందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మొగళ్ళపల్లి సురేష్, బాలు, మాల్యాద్రి, వెంకయ్య, కాటంరెడ్డి అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరు మండలంలో గడపగడపకు మన ప్రభుత్వం



**అల్లూరు, నవంబరు 9 ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అల్లూరు మండలంలోని ఉడ్‌హౌస్‌పేట గ్రామం వద్ద కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలు అందించి అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడటం అందరి బాధ్యత అన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం అల్లూరు మండలంలో మొదలు పెట్టడం సంతోషంగా వుందన్నారు. ఈ రోజు ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న సంక్షేమ పథకాలను వారికి తెలియజేశామన్నారు. నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి,కొండ్రెడ్డి రంగారెడ్డి, అల్లూరు తహశీల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, సామంతుల సురేష్‌రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, పెనుబోలు సుధీర్‌రెడ్డి, కోదూరు సాధక్‌రెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, ఉస్మాన్ షరీఫ్, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## షుగర్ క్లినిక్‌ను ప్రారంభించిన అపోలో



**నెల్లూరు నవంబర్ 9, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మధుమేహ వ్యాధిగ్రస్తుల కోసం ఆ ఆసుపత్రిలో ప్రత్యేక షుగర్ వ్యాధి వైద్యశాలని ప్రారంభించారు. ముత్తుకూరు రోడ్డు, రాంజీనగర్, పినాకిని అవెన్యూలో ఏర్పాటు చేసిన అపోలో షుగర్ క్లినిక్‌ను అపోలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్‌సతీష్, అపోలో షుగర్ క్లినిక్ ఆపరేషనల్ హెడ్ పి.కృష్ణ, ఆసుపత్రి సీనియర్ ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ నిషితారెడ్డి, డాక్టర్ రామ్మోహన్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైద్యశాల రోగుల కోసం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు ప్రత్యేక డాక్టర్లతో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఇందులో షుగర్ వ్యాధికి చికిత్స చేయడానికి 360-డిగ్రీల పరిష్కారాలను అందిస్తుందని వెల్లడించారు. మధుమేహం నిర్వహణలో విజయవంతమైన విధానమన్నారు. నిరంతరం నిపుణుల పర్యవేక్షణతో, ఎండోక్రైన్ సమస్యలకు సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 33నగరాల్లో 100కిపైగా అపోలో షుగర్ క్లినిక్‌ల ద్వారా 5లక్షలకుపైగా వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ క్లినిక్‌లలో రాత్రిపూట కూడా డయాబెటిస్ హెల్త్ కోచ్‌లు, ఎమర్జెన్సీ డాక్టర్ సపోర్టు(టెలిఫోను) ద్వారా నిరంతరం సేవలను అందిస్తామన్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో అపోలో ఈ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లావాసులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అపాయింట్‌మెంటు కొరకు టోల్‌ఫ్రీ నంబరు 18001031010లో సంప్రదించాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవంలో అపోలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కావలిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**కావలి, నవంబరు 9 ప్రభాతవార్త** మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలు కావలి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కావలి ఏరియా వైద్యశాలలో రోగులకు డాక్టర్ల చేతుల మీదుగా రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎయంసి వైస్ ఛైర్మన్ గోసల గోపాల్‌రెడ్డి, కర్నాటి వెంకట సుబ్బారావు,పాలవల్లి పద్మనాభరెడ్డి, దద్దాల ప్రభాకర్‌గౌడ్,శరత్‌రెడ్డి, పంగా వెంగళ్‌రెడ్డి, నాగసూరి సురేష్, బాల్‌రెడ్డి, జ్వాలా చంద్ర, శ్రీనివాసులు. ఏరువ రమేష్, కోటా శ్రీనివాసులురెడ్డి, మద్దులూరు కొండల్, చిలక చంద్రమోహన్, కె.గోపీకృష్ణ, అప్పల కళ్యాణచక్రవర్తి, దద్దాల వెంకటస్వామి, ఎస్.వేణుబాబు, అలేఖ్య, సుశీల, వంటేరు ప్రసాద్, గుర్రం మల్లికార్జునచౌదరి, దద్దాల వెంకట కృష్ణ, తిరుమలరెడ్డి, షేక్ సుల్తాన్, తాతా సుధాకర్, మోర్ల కిషోర్, పి.సింధూ, పోసిన సుబ్బారావు, సురగాని సుధాకర్, సురగాని ప్రభాకర్, ఏడుకొండలు, దద్దాల నాగరాజు, పి.మధు, దద్దాల ప్రభుదేవ, టి.డి.రాజు, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. మచ్చలేని నీతి నిజాయితీ కలిగిన మంచి రాజకీయ నేత కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అని తెలిపారు. నమ్మిన వారి కోసం ఆయన పాటుపడుతున్న తీరు చెప్పుకోదగ్గ విశేషమన్నారు. విలక్షణమైన, అభిమానులు, జనం కలిగిన మంచి నాయకుడు కాటంరెడ్డి అని కొనియాడారు. ఆయన బాటలో పయనిస్తామన్నారు.

## వ్యతిరేకతతో చెత్త పన్ను తగ్గింపు



**నెల్లూరు నవంబర్ 9, ప్రభాతవార్త-వైద్యం** నగర ప్రజల్లో ఎమ్మెల్యే అనిల్‌పై పూర్తి స్థాయిలో వ్యతిరేకత ఏర్పడడంతోనే అ'నిల్' చెత్త పన్నును తగ్గిస్తానని ప్రకటించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నెల్లూరు ఎమ్మెల్యే టిక్కెట్టు రాదని నగరంతో తనకు పనిలేదనే ఆలోచనతో గతంలో చెత్త పన్ను కట్టాలని పెట్టిందే అనిల్‌కుమార్‌యాదవ్ అని, ఇప్పుడు మూడు నియోజకవర్గాలను తిరిగి ఆ నియోజకవర్గాల్లో ఎక్కడ కూడా ఎమ్మెల్యే సీటు దక్కదని తెలుసుకుని నగర ప్రజలపై కపట ప్రేమను ఒలకపోస్తున్నాడని కోటంరెడ్డి ఆరోపించాడు. రెండేళ్ళ నుండి చెల్లిస్తున్న చెత్త పన్నును వెనక్కి ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశాడు. నెల్లూరు జమిందారుగా ఫీలయ్యే అనిల్ పెంచిన ఆర్టీసీ, గ్యాస్, కరెంటు, సిమెంటు, స్టీలు, ఇసుక ధరలను కూడా తగ్గించాలని ఆయన డిమాండ్ చేశాడు. దమ్ముంటే ఎన్టీఆర్ ఇళ్ళ కోసం లబ్దిదారులు కట్టిన డబ్బులను, గృహాలను వెంటనే అందచేసి నగర ప్రజలపై ఆయనకున్న అభిమానాన్ని చాటుకోవాలని సవాల్ విసిరారు. తమ ప్రభుత్వంలో ఇసుకను ఉచితంగా ఇస్తే వైసీసీ దానిని అమ్ముకుంటున్న విషయం అనిల్‌కి తెలియదాని ప్రశ్నించాడు. భారతి సిమెంటు ధరను అనిల్ తగ్గించాలని హేళన చేశాడు. అనిల్ నగరానికి చేసింది నిల్ అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. వాలంటీర్లను వెంట పెట్టుకుని పాదయాత్ర చేస్తున్న అనిల్‌కు నగర ప్రజల సమస్యలు కనిపించలేదాని శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించాడు. నిత్యం ప్రమాదాలకు అడ్డాగా మారిన సింహపురి ఆసుపత్రి కూడలి వద్ద బార్‌ను మూసెయ్యకపోతే పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని కోటంరెడ్డి హెచ్చరించారు. దాంతోపాటు సాయిబాబా గుడి వద్ద ఉన్న వైన్‌షాపును కూడా మూసెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిట్టి.సత్యనాగేశ్వరరావు, ఉచ్చి,భువనేశ్వర్‌ప్రసాద్, కువ్వారపు.బాలాజీ,జాఫర్, ప్రశాంత్, షరీఫ్, పుట్టా.అజయ్‌రెడ్డి, జహీర్, వినుకుల.సుధాకర్‌రాజులు పాల్గొన్నారు.

## గ్లెనీగల్స్ గ్లోబల్ నందు 100మందికి లివర్ మార్పిడి



**నెల్లూరు నవంబర్ 9, ప్రభాతవార్త-వైద్యం** చెన్నై గ్లెనీగల్స్ గ్లోబల్ హెల్త్‌సిటీ ఆసుపత్రిలో కరోనా ప్యాండమిక్ సమయంలో సైతం 100మంది చిన్నారులకు అత్యంత విజయవంతంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని ఆ సంస్థ కార్పొరేట్ హెడ్ వాకా.భాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మాగుంటలేఅవుట్‌లోని డిఎస్ఆర్ గెస్ట్‌ఇన్ సమావేశ మందిరంలో లివర్ మార్పిడి చేయించుకుని ఆరోగ్యంగా ఉన్న వారితో కలిసి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా లివర్ ట్రాన్స్‌పాంటేషన్ సర్జన్ డాక్టర్ పచ్చ.రజనీకాంత్ మాట్లాడుతూ లివర్ మార్పిడి పట్ల అపోహలు వీడాలన్నారు. లివర్ మార్పిడి ఆపరేషన్‌ను 12 నుండి 16గంటలు చేయాల్సి ఉందన్నారు. రక్త సంబంధీకులు లివర్‌ను దానం చేస్తే రోగి సులభంగా కోలుకుంటారన్నారు. దాతకు లివర్ స్వీకరించిన వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. వైరస్, జీవనశైలి, అలవాట్లు వల్ల లివర్ దెబ్బతింటుందన్నారు. చిన్నపిల్లల్లో వైరస్, జన్యు సమస్యల వల్ల, ఎంజైముల లోపాలు వల్ల లివర్ దెబ్బతింటుందన్నారు. లివర్ దెబ్బతినే వారిలో పొట్ట పెద్దది కావడం, కామెర్లు విపరీతమైన అలెర్జీ తదితర లక్షణాలు వస్తాయన్నారు. లివర్ దెబ్బతింటే ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకోవాలన్నారు. 10 ఏళ్ళ క్రితం లివర్ దెబ్బతింటే మందులు మాత్రమే వాడేవారని కొంతకాలానికి మరణం సంభవించేదన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ రాకపోయినా చిన్నపిల్లల గురించి ఆన్‌లైన్‌లో వివరాలు అందిస్తే అనేకమంది దాతలు సాయం చేస్తున్నారన్నారు. అందువల్ల రోగులు భయపడకుండా ఆసుపత్రికి వచ్చి వైద్యం పొందాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తికి చెందిన సుబ్బలక్ష్మి, జగదీష్ దంపతులు మాట్లాడుతూ ఏడాదిలోపు తమ బిడ్డ మునీశ్వర్‌కు లివర్ సమస్య వచ్చిందన్నారు. రాత్రిళ్ళు కూడా నిద్రపోయేవాడుకాదన్నారు. జిలలకు గిరుకుంటూ ఏడ్చేవాడన్నారు. తమ బిడ్డకు తండ్రిగా 150 గ్రాముల లివర్‌ను దానం చేశానని జగదీష్ తెలిపారు. ఇప్పుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నాడని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకున్న వారు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వం



**వింజమూరు, నవంబర్9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారంకోసమే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించిందని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరు మండలంలోని వెంకటాద్రిపాళెం, శంఖవరం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల వైసిపి కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, సొసైటీ ఛైర్మన్ జూపల్లి రాజారావ్‌లు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని గడపగడపకు తిరిగి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల వివరాలను వివరిస్తూ లబ్ధిపొందిన కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న అంతర్గత రోడ్లు, డ్రేనేజీ , విద్యుత్, మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు . ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలతో మమేకమైన నాయకుడికే ప్రభుత్వంలో ప్రథమస్థానం కల్పిస్తానని హామీ ఇచ్చాడన్నారు.ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రత్యక్షంగా పరిపాలనపై అవగాహన కలుగుతుందన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం 99శాతం హామీలను నెరవేర్చిందని, మిగిలిన 1శాతం కూడా హామీలను నెరవేరుస్తుందన్నారు. మిగిలిన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడతామన్నారు . ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా ఈకార్యక్రమం జరుగుతుందన్నారు. శంఖవరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి రిజిస్టర్లను పరిశీలించివ్యవసాయ అధికారులకు రైతులు సాగుచేస్తున్న ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసేలా చూడాలన్నారు .సర్పంచ్ భోగిరెడ్డి మల్లీశ్వరి ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ స్వరూపరాణి , మాజీ సర్పంచ్ లెక్కల సుధాకర్‌రెడ్డి, నాయకులు మద్దూరి చిన్ని కృష్ణారెడ్డి, మద్దూరి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, భోగిరెడ్డి ఓబులురెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, లింగాలదిన్నె శేఖర్‌రెడ్డి, గోత్రం హజరత్తయ్య, లెక్కల వెంకటనారాయణ, వెణుతుర్ల నాగిరెడ్డి , చింతల పెంచలయ్య, సానం రమణారెడ్డి, పోలుబోయిన వెంగయ్య అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, రొడ్డా కొండయ్య, ఎనిమిరెడ్డి కొండలరావ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్లకు శిక్షణ



నెల్లూరు టౌన్, నవంబరు 9, ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సరైన మార్గంలో నిర్వహించేలా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షించాలని జిల్లా ఐసీడీయస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సౌజన్య సూచించారు. నెల్లూరు నగరంలోని గాంధీనగర్‌లో ఉన్న మహిళా ప్రాంగణంలో జిల్లాలో కొత్త అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టిన 31 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు ఐదు రోజుల పాటు జరిగే ప్రత్యేక శిక్షణా కార్యక్రమం బుధవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ సౌజన్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రారంభం రోజు శిక్షణకు హాజరైన ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు అంశాలపై పీడీ సూచనలు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు ప్రతి రోజు ఎంతమంది హాజరవుతున్నారో హాజరు పట్టీలను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికను తయారు చేసుకోవాలని సూచించారు. అలాగే ఆయా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా సరఫరా అయ్యే విధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా విధులకు గైర్హాజరయ్యే వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నివేదికను జిల్లా ప్రాజెక్ట్ కార్యాలయానికి అందజేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు సమయపాలన తప్పనిసరిగా పాటించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రెండు అంగన్‌వాడీ కేంద్రాలను ఏకీకృతం చేసి తద్వారా అందులో ఒక కార్యకర్తను ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్‌గా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 31 మందికి నియమించడం జరిగిందన్నారు.


వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కొండాపురం, మండలాలకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031